# చోళమండలం లాభం రూ.305 కోట్లు

- క్యూ2లో49.3 శాతం వృద్ధి

**చెన్నై:** చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 49.3 శాతం వృద్ధితో రూ.304.67 కోట్లు ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.203.93 కోట్లు నమోదు చేసింది. స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన ఆదాయం రూ.1675.83 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1350.31 కోట్లని తెలిపింది. కాగా ఈ ఆర్థికసంవత్సరం మొదటి సగభాగంలో నికరలాభం రూ.589.91కోట్లు ఆర్జించగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.413.61 కోట్లని తెలిపింది. కాగా ఆరు నెలల కాలానికి ఆదాయం రూ.3,296.30 కోట్లు కాగా క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.2663.43 కోట్లని తెలిపింది. కంపెనీ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ కింద రూ.47,720 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.36,456 కోట్లని తెలిపింది. బీఎస్ఈలో దీని షేరు 1.70 శాతం క్షీణించి రూ.1,245.95 వద్ద ట్రేడ్ అయ్యింది.